క్లుప్తంగా

స్పీకర్‌ను కలిసిన టీఎన్‌జీవోలు



సుభాష్‌నగర్: అసెంబ్లీ స్పీకర్‌గా ఎన్నికైన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను గురువారం హైదరాబాద్‌లో జిల్లా టీఎన్‌జీవో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయనకు పుష్పగుచ్ఛం అందించి, సన్మానించారు. ఎంప్లాయీస్ జేఏసీ జిల్లా చైర్మన్ అలుక కిషన్, టీఎన్‌జీవో జిల్లా ప్రధానకార్యదర్శి నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇంధన పరిరక్షణ దినోత్సవం



సిరికొండ: మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాలలో నేషనల్ గ్రీన్ కోర్ ఆధ్వర్యంలో గురువారం జాతీయ ఇంధన పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంధన పరిరక్షణ కోసం ప్రతిజ్ఞ చేశారు. విద్యార్థులకు చిత్ర లేఖనం, ఉపన్యాస పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులను అందచేశారు. ప్రిన్సిపాల్ నర్సయ్య మాట్లాడుతూ.. సహజ శక్తి వనరులను పరిమితంగా వాడుకోవాలని, పునరుత్పాదక శక్తి వనరులు, ఇంధన వనరుల పొదుపుపై నవతరం దృష్టి సారించాలన్నారు.

బాధిత కుటుంబానికి చేయూత



జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన దాసరి సుజాతతోపాటు ఆమె భర్త అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబానికి గురువారం సుజాత చిన్ననాటి మిత్రులు '1998–99' ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.18వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. రమేష్, గంగాధర్, సుమలత, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి విరాళం



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి గురువారం వీడీసీ క్యాషియర్ మాడవేడి శంకర్ రూ.5వేల విరాళాన్ని అందజేశారు. పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ గడ్డం రాజారెడ్డి, సర్పంచ్ జక్కం చంద్రకళా బాల్‌కిషన్, ఎంపీటీసీ గంగారెడ్డి, మరియా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వెలుగు చంద్రశేఖర్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: తెలుగు వెలుగు సమాఖ్య 44వ వసంతంలోకి అడుగు పెట్టిన సందర్భంగా సమాఖ్య కార్యదర్శి చంద్రశేఖర్‌రావును గురువారం కవి, సభా సామ్రాట్ వ్యాఖ్యాన విద్వాన్ మణి వీపీ చందన్‌రావు సమాఖ్య కార్యాలయంలో సన్మానించారు. గత 43 సంవత్సరాలుగా తెలుగు వెలుగు సమాఖ్య ద్వారా జిల్లాలోని కవులను, కళాకారులను, విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారిలో ఉన్న ప్రతిభను గుర్తించి సన్మానాలు చేస్తుండటం అభినందనీయమన్నారు. అందరి అభిమాన పాత్రులైన చంద్రశేఖర్‌రావు సేవలను చందన్‌రావు కొనియాడారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీలు వేస్తాం



నిజామాబాద్‌అర్బన్: జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల మండల కమిటీలు నేటి నుంచి వేస్తామని జిల్లా అధ్యక్షుడు ప్రమోద్ తెలిపారు. నగరంలో ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో గురువారం నిర్వహించిన సంఘ సమావేశంలో ఆయన మాట్లాడారు. జనవరి 15 వరకు మండల కమిటీలు వేస్తామన్నారు. నాయకులు గంగాధర్, ప్రవీణ్, పద్మ, యమున, సత్తెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

జీడీఎస్‌ల సమస్యలు పరిష్కరించాలి



ధర్పల్లిలో నిరసన తెలుపుతున్న పోస్టల్ ఉద్యోగులు



ఇందల్వాయిలో..

ధర్పల్లి: తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని గ్రామీణ తపాలా శాఖ సిబ్బంది డిమాండ్ చేశారు. ఈమేరకు వారు మండలకేంద్రంలో చేపట్టిన సమ్మె గురువారం మూడో రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గ్రూప్ బీమా కింద రూ. 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని వెల్లడించారు. సిబ్బంది ప్రశాంత్, రవి, ఉమేందర్, నరహరి, అనిల్, అశోక్ గౌడ్, రాజేందర్ రెడ్డి, జీషన్ తదితరులు పాల్గొన్నారు.

ఇందల్వాయి మండల కేంద్రంలో..

ఇందల్వాయి: మండల కేంద్రంలోని తపాలా శాఖ కార్యాలయం ఎదుట పోస్టల్ ఉద్యోగులు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. సిబ్బంది మాట్లాడుతూ.. తమకు ఎనిమిది గంటల పనితో పాటు పెన్షన్ సదుపాయం కల్పించాలని, గ్రూప్ ఇన్సురెన్స్ కల్పిస్తూ కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా అందించాలని, కమలేష్ చంద్ర కమిటీ సిఫార్సులు అమలు చేయడంతో పాటు తమ డిమాండ్లను అంగీకరించాలన్నారు. లేదంటే సమ్మెను ఉధృతం చేస్తామన్నారు. బీపీఎంలు శ్రీనివాస్, రాంచందర్, శ్రీలత, ఏబీపీఎంలు జీవన్, అబ్దుల్ సత్తార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థి సంఘ నాయకులు

సుభాష్‌నగర్: రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామి విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) జిల్లా ప్రధానకార్యదర్శి కర్క గణేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కలెక్టరేట్ ఎదుట వారు ధర్నా నిర్వహించారు. అనంతరం ఏవో ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా కర్క గణేష్ మాట్లాడుతూ.. గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో పీజీ లెక్చరర్లను నియమించాలన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా విస్మరించిందని, పేద విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ రాక ఉద్యోగాలు కోల్పోవాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. విద్యార్థులకు న్యాయం చేసేలా సీఎం రేవంత్‌రెడ్డి చర్యలు చేపట్టాలని, లేకుంటే విద్యార్థి ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఎస్‌కే అఫూర్, ఆముక్త, యశ్వంత్, అమర్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై గ్రామసభ

కమ్మర్‌పల్లి: మండలంలోని కోనాసముందర్ లో ఉపాధిహామీ పథకం పనులపై సర్పంచ్ ఇంద్రాల రూప అధ్యక్షతన గురువారం గ్రామసభ నిర్వహించారు. బడ్జెట్‌కు అనుగుణంగా పనులు చేపట్టాలని సర్పంచ్ సూచించారు. సీసీటీ, డబ్ల్యూపీ, కుంటలు, పంట కాలువలు, ఇంకుడు గుంతలు, భూమి చదును పనులు, చెక్ డ్యాముల నిర్మాణం, పండ్ల తోటల పెంపకం తదితర పనులపై గ్రామసభలో చర్చించారు. హరితహారం మొక్కల కోసం నర్సరీ ఏ ర్పాటు చేయడానికి స్థలం చదును చేయాలన్నా రు. కార్యదర్శి నవీన్‌గౌడ్, టీఏ మంజురాణి, ఎఫ్ఏ గోపాల్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక



హాకీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

ఇందల్వాయి: మండలంలోని ఎల్లారెడ్డిపల్లి పాఠశాల విద్యార్థులు ఇటీవల నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో ప్రతిభ చూపి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈసందర్భంగా సదరు విద్యార్థులను గురువారం ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. పాఠశాలకు చెందిన విద్యార్థులు లావుడియా రాకేష్, లావుడియా గుర్నాథ్ ఈనెల 16 ,17 , 18 తేదీలలో కామారెడ్డిలో జరగబోయే స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్–14 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పాల్గొంటారన్నారు. అలాగే ఈనెల 13న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్‌జీఎఫ్) అండర్–17 సంవత్సరాల బాల బాలికల ఉమ్మడి నిజామాబాద్ జిల్లా హాకీ ఎంపికలు ఆర్మూర్‌లో జరిగాయి. ఇందులో లావుడియా అరవింద్, బోధన్ మల్లికార్జున్, లావుడియా జీవన్ ఎంపికయ్యారు. హెచ్ఎం తారా చంద్రశేఖర్, సర్పంచ్ గుర్రపు నరేష్, ఎంపీటీసీ తలారి బాబురావు, ఉప సర్పంచ్ గొల్ల శ్రీనివాస్ వారిని అభినందించారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న ఏఎస్సై హబీబ్

డిచ్‌పల్లి: మత్తు పదార్థాలైన గంజాయి, ఆల్కాహాల్ వంటి వాటికి విద్యార్థులు, యువత దూరంగా ఉండాలని డిచ్‌పల్లి ఏఎస్సై హబీబ్ సూచించారు. మండలంలోని సుద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఆయన విద్యార్థులకు సైబర్ సెక్యూరిటీ, రోడ్డు భద్రత నియమాలు, మత్తుపదార్థాల నుంచి విముక్తి తదితర అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై టోల్‌ఫ్రీ నెంబర్ 1930కి ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. విద్యార్థులు అడిగిన సందేహాలను ఏఎస్సై నివృత్తి చేశారు. హెచ్ఎం నరేష్, ఉపాధ్యాయులు, హెడ్‌కానిస్టేబుల్ రమణ, హోంగార్డ్స్ హసన్, సరిచంద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలి

తెయూ(డిచ్‌పల్లి): తెలంగాణ యూనివర్సిటీ పరిధిలోని గిరిరాజ్ ప్రభుత్వ పీజీ కాలేజ్‌లో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులకు రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం తెయూ పరిపాలనా భవనం ఎదుట పీడీఎస్‌యూ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా రాజేశ్వర్ మాట్లాడుతూ.. కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులు పెట్టి సరిపడా లెక్చరర్స్, ల్యాబ్ సౌకర్యాలు లేకుండా విద్యార్థులకు అరకొర చదువులు చెబుతున్నారని ఆరోపించారు. నాయకులు ప్రిన్స్, దేవిక, శివసాయి, రవీందర్, రామకృష్ణ, అక్షయ్, ఆకాష్ పాల్గొన్నారు.

కొత్త ఓటర్లను నమోదు చేయించాలి



సిరికొండ: జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ఆదేశాల మేరకు 2024 జనవరి 1నాటికి 18 ఏళ్లు నిండే వారిని ఓటర్లుగా నమోదు చేయించాలని తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఓటర్ల నమోదుపై బీఎల్‌వోలు, పంచాయతీ కార్యదర్శులతో గురువారం ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ మాట్లాడుతూ.. ఇది వరకే ఓటరుగా నమోదు అయి ఉన్న వారి వివరాల్లో మార్పు చేర్పులు ఏవైనా ఉంటే వాటిని చేయించాలన్నారు. ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఎమ్మార్ఐ గంగరాజం పాల్గొన్నారు.

18, 21 తేదీల్లో ఆర్మూర్‌లో వేసెక్టమీ శిబిరం

ఆర్మూర్‌టౌన్: ఈనెల 18వ తేదీన ఆర్మూర్ ఏరియా ఆ స్పత్రిలో, 21 మోర్తా డ్ ఆస్పత్రిలో వేసెక్టమీ శిబిరం నిర్వహించనున్నట్లు జిల్లా వైద్యా .ధికారి డాక్టర్ సుదర్శన్ తెలిపారు. ఆర్మూ ర్ ఏరియా ఆస్పత్రిలో వైద్యాధికారులతో డీఎంహెచ్‌వో గురువారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుట్టు, కోత లేకుండా మగవారికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌ను సులభంగా నిర్వహించడం జరుగుతుందని, దీన్ని పురుషులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. వేసెక్టమీతో ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉండవని, ఆపరేషన్ కోసం వచ్చే వారు ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ వెంట తీసుకురావాలన్నారు. సమావేశంలో వైద్యాధికారి అశోక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో రమేశ్, ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన సర్పంచులు



డిచ్‌పల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బీఆర్‌ఎస్‌కు సర్పంచులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి హైదరాబాద్‌లోని తన నివాసంలో వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచులు జగదీష్‌రాథోడ్, తారాసింగ్, సునీతరఘు, ఉపసర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు ఉన్నారు.

అనారోగ్యంతో జీపీ కార్మికుడి మృతి



మోపాల్: మండలంలోని మంచిప్ప జీపీ కార్మికుడు వేముల ధర్మయ్య (57) అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ ఇందూరి సిద్ధార్థ, ఉపసర్పంచ్ జగదీష్ గ్రామపంచాయతీ తరఫున అంత్యక్రియలకు తక్షణ సాయం కింద రూ.10వేలు అందించారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

పర్మిట్ రూమ్‌లను తొలగించాలి



ఖలీల్‌వాడి: రాష్ట్రంలోని వైన్స్ దుకాణాల వద్ద పర్మిట్ రూంలను తొలగించాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత డిమాండ్ చేశారు. నగరంలోని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం జిల్లా కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నూతన కాంగ్రెస్ ప్రభుత్వానికి సంఘ తరపున శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు బెల్ట్ షాపులను రద్దు చేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయాలని కోరారు. సంఘం జిల్లా అధ్యక్షురాలు గీతాంజలి ప్రధాన కార్యదర్శి దండు జ్యోతి, నగర నాయకులు అశ్విని చిన్నబాబు పాల్గొన్నారు.

వైభవంగా మహా పడిపూజ

ఇందల్వాయి: మండలంలోని సిర్నాపల్లి గ్రామంలో గురువారం అయ్యప్ప మహా పడిపూజను గ్రామస్తులు వైభవంగా నిర్వహించారు. గురుస్వామి అల్లాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్ విజయ్, ఎంపీటీసీ అశ్విని శ్రీనివాస్, వీడీసీ సభ్యులు, గురు స్వాములు పండరి, రాజు, గంగారెడ్డి, వివిధ గ్రామాల స్వాములు తదితరులు పాల్గొన్నారు.

లైబ్రరీకి కుర్చీల వితరణ



నిజామాబాద్ సిటీ: ఖలీల్‌వాడి జిల్లా గ్రంథాలయంలో గురువారం రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆరు పుస్తకాలు భద్రపరిచే అలమారాలు, 50 కుర్చీలను రోటరీ సర్వీస్ ట్రస్ట్ మాజీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షుడు ధర్మపురి సురేందర్ వితరణ చేశారు. దాత ఎస్ దినేష్‌రెడ్డి మాట్లాడుతూ.. తన తాత, నిజామాబాద్ మున్సిపల్ మాజీ చైర్మన్ నల్ల రుక్మారెడ్డి జ్ఞాపకార్థంగా గ్రంథాలయానికి విరాళంగా అందించానన్నారు. క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ, కార్యదర్శి ఎస్ ప్రసన్న కుమారి, బాబురావు, రోటరీ సర్వీస్ ట్రస్ట్ చైర్మన్ వేదాప్రకాష్ మిట్టల్, కార్యదర్శి జితేంద్ర మలాని, కోశాధికారి జ్ఞాన ప్రకాష్, దాతలు శ్రీరామ్ సోనీ, అడ్వకేట్ వసంతకుమారి, హరిప్రసాద్, సభ్యులు వీరేంద్ర పర్మర్, శ్రీనివాసరావు, ధన్‌పాల్ శ్రీనివాస్, సిబ్బంది బుగ్గారెడ్డి, తారక్, రాజారెడ్డి పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జీజీహెచ్ సిబ్బంది

ఖలీల్ వాడి: నగరంలోని జిల్లా ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం క్రిస్మస్ (ఏసు క్రీస్తు జన్మదిన వేడుకలు) బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమరాజ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు. అనంతరం ప్రతిమారాజ్ మాట్లాడుతూ.. ఏసుక్రీస్తు ఒక సాధారణ పశువుల పాకలో జన్మించినా తన వ్యక్తిత్వంతో లోకానికి రారాజు అయినారన్నారు. ఆస్పత్రిలో జనవరి 1న నూతన సంవత్సర వేడుకల మొదలుకొని అన్ని వర్గాల పండుగలను జరుపుకుంటూ చివరి నెల డిసెంబర్‌లో క్రిస్మస్ వేడుకలతో సంవత్సరం ముగుస్తుందన్నారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు ఏసుక్రీస్తు జన్మ వృత్తాంతంనకూ సంబంధించిన రూపకాన్ని ప్రదర్శించారు. అలాగే సీఎస్ఐ చర్చి బృందం ఆధ్వర్యంలో ఆస్పత్రి సిబ్బందితో కలిసి భక్తి గీతాలను ఆలపించారు. ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన 'విజయ యాత్ర'

నిజామాబాద్ సిటీ: శ్రీ కంచి కామకోటి పీఠాధిపతులు జగద్గురు శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి 'నిజామాబాద్ విజయ యాత్ర' గురువారం ముగిసింది. నగరంలోని గంగాస్థాన్ ఉత్తర తిరుపతి క్షేత్రానికి రెండురోజుల క్రితం స్వామీజీ విజయ యాత్రలో భాగంగా విచ్చేశారు. ఈసందర్భంగా ఆయన మహాత్రిపుర సుందరి సమేత శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి ఆరాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. గురువారం ఉదయం స్వామిజీ భక్తులకు దర్శనం ఇచ్చి, హైదరాబాద్‌కు వెళ్లిపోయారు. ఆలయ ఫౌండర్ ట్రస్టీ హెచ్ సంపత్, వివిధ ఆలయాల అర్చకులు పాల్గొన్నారు.

పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహిస్తాం



మాట్లాడుతున్న పెన్షనర్ల సంఘ నాయకులు

నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యూ అంబేడ్కర్ భవన్‌లో ఈ నెల 19న పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలంగాణ ఆల్ పెన్షనర్స్– రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్ రావు తెలిపారు. నాందేవ్‌వాడలోని సంఘ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధన రథసారథి ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు, రాష్ట్ర నాయకులు, జిల్లా అధికారులు అతిథులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. పెన్షనర్లు, రిటైర్డ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ప్రధాన కార్యదర్శి మధుసూదన్, కోశాధికారి ఈవిల్ నారాయణ, తదితరులున్నారు.

ఒత్తిడిని జయిస్తేనే విజయం సాధ్యం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వైద్యుడు

డిచ్‌పల్లి: విద్యార్థులు ఒత్తిడిని అధిగమిస్తేనే విజయం సాధ్యమవుతుందని మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ ఎండమూరి రవితేజ పేర్కొన్నారు. పరీక్షలు రాగానే కొందరు విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురై, సరిగా రాయలేకపోతారన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజ్‌లో గురువారం వైద్య ఆరోగ్యశాఖ, సూర్య ఆరోగ్య సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో 'మానసిక ఒత్తిడి నిర్మూలన' అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా రవితేజ మాట్లాడుతూ.. విద్యార్థులు పరీక్షల్లో, జీవితంలో ఒత్తిడిని ఏవిధంగా జయించాలనే విషయమై కొన్ని మెళకువలను నేర్పించారు. మానసిక ఒత్తిడికి లోనైన వారు టోల్‌ఫ్రీ నెంబర్ 14416ను సంప్రదించాలని, తగిన సహాయం అందిస్తారని తెలిపారు. ప్రిన్సిపాల్ సీహెచ్ చంద్రవిఠల్, అధ్యాపకులు, సూర్య ఆరోగ్యసంస్థ చీఫ్ ఆపరేషన్స్ ఆఫీసర్ రాజేంద్రకుమార్ విక్రమ్, విద్యార్థులు పాల్గొన్నారు.

నేడు సిరికొండ మండల సమావేశం

సిరికొండ: మండల కేంద్రంలో శుక్రవారం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో లక్ష్మీప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సంగీత అధ్యక్షతన జరిగే సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అన్ని శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆయన కోరారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	62,250	వెండి (కిలో)	75,300
22 క్యారెట్స్	57,396	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు


చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	160
		లైవ్	120
స్కిన్‌లెస్	190	మటన్	750

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	25	గాజరుగడ్డ	40	60
బెండకాయ	50	80	పచ్చిమిర్చి	40	60
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	30	50	ఆలుగడ్డ	16	35
బీర్నీసుకాయ	50	80	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	20	40	బీట్‌రూట్	30	60
పాలకూర	40	60	కరివేపాకు	60	80
మెంతికూర	40	60	చామగడ్డ	40	60
కొత్తిమీర	30	50	గోరుచిక్కుడు	60	80
పుదీనా	50	80	చిక్కుడుకాయ	50	70
క్యాప్సికం	50	80			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-2: యానిమల్(తెలుగు)-12.00; యానిమల్ (హిందీ)-3.45, 10.30; జోరుగా హుషారుగా (తెలుగు)-7.40
- స్క్రీన్-3: దళారీ (తెలుగు) -10.40; పిండం(తెలుగు)-4.30; హాయ్ నాన్న- 1.30, 7.30, 10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1: యానిమల్(తెలుగు)-11.05, 6.20; హాయ్ నాన్న(తెలుగు)-3.05, 10.20
- స్క్రీన్-2: యానిమల్(హిందీ)-10.00,6.00, 10.00; యానిమల్(తెలుగు)-2.00
- స్క్రీన్-3: తికమకతండ(తెలుగు)-1.10; సామ్ బహదూర్ (ఇంగ్లీష్)- 3.40; ఎక్స్ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)-6.50; పిండం(తెలుగు)-10.10
- స్క్రీన్-4: లాంగ్‌లైవ్(తెలుగు)-11.05; శాంతల(తెలుగు)-1.55; జోరుగా హుషారుగా (తెలుగు)- 4.20; కలశ (తెలుగు)-10.30

- దేవి: హాయ్ నాన్న(తెలుగు)
- నటరాజ్: యానిమల్(హిందీ)
- లలితామహల్: యానిమల్(తెలుగు)
- విజయ్: ఎక్స్ట్రా ఆర్డినరీ మెన్(తెలుగు)

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)

Office mail : nzbadvt@gmail.com

సాక్షి పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

నిజామాబాద్ అర్బన్ & రూరల్ రాంనాథ్ : 7997958181
ఆర్మూర్ శివ : 9848956776
బాల్కొండ ప్రశాంత్ : 8919850800
బోధన్ కృష్ణ : 7997958178
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899